






దుర్గాలమ్మ ఉత్సవాలకు సర్వం సిద్ధం



చంద్రంపాలెం చదును వద్ద దుర్గాలమ్మ ఊరేగింపునకు సిద్ధం చేసిన ఘటాలు



అలంకరణలో అమ్మవారు

మధురవాడ: చంద్రంపాలెం జాతర గట్టు దుర్గాలమ్మ పండగ మహోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. మధురవాడ పరిసర 14 గ్రామాల ఆరాధ్య దేవతలు ఎర్నమ్మ, దండు మారమ్మ, మొగదారమ్మ, కొత్తమ్మ అమ్మవార్ల ఉత్సవాలు ముగిసిన తర్వాత దుర్గాలమ్మ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా 12న తొలేళ్లు, 13న మంగళవారం ప్రధాన పండగ నిర్వహించనున్నారు. అదేరోజు నూకాలమ్మకు పసుపు కుంకమ సమర్పించడం, ఉయ్యాలు - కంబాలు, పాలధార, తర్వాత అమ్మవారి ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు చెప్పారు. ఈ రెండు రోజులపాటు మధురవాడ నుంచి మిథిలాపురి వుడా కాలనీ వరకు సర్వీసు రోడ్డును అనుకుని నివసిస్తున్న ప్రాంతీయులు ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు సాగించి సహకరించాలని పెద్దలు, పోలీసులు విజ్ఞప్తి చేశారు.

పుస్తకాలు, బ్యాగుల పంపిణీ



పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

కొమ్మాది: జీవీఎంసీ 8వ వార్డు రుషికొండలో ఓం శ్రీ యోగా సెంటర్ ఆధ్వర్యంలో సమకూర్చిన బ్యాగులు, పుస్తకాలు, వాటర్ బాటిల్స్, పెన్సిల్ బాక్స్, పండ్లను 25 మంది పేద విద్యార్థులకు ఆదివారం అందజేశారు. యోగా సంస్థ వ్యవస్థాపకులు చిలక వెంకట రమేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కోసం సహాయం చేయడం సంతోషకరమన్నారు. త్వరలో సంస్థ పేరుతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు టి.శాంతారామ్, సీహెచ్.శివప్రసాద్, ఎస్.శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

భీమునిపట్నం : కళాశాల ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతున్న తాడివాడకు చెందిన సోనీ అనే విద్యార్థినికి ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి(ఫాబ్) సభ్యులు ఆదివారం రూ.10 వేలు అందించారు. కాళ్ల సన్నీ, ముసునూరి సూర్యశ్రీనివాస్, సత్యనారాయణ, సాయి, నరేంద్ర కుమార్, దేవానంద్, అశోక్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా కిక్ బాక్సింగ్ పోటీలు ప్రారంభం



పోటీలు ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు తదితరులు

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డు వైఎస్సార్ కాలనీలో ఆదివారం సాయంత్రం జగనన్న ట్రోఫీ పేరుతో షాడో కిక్ బాక్సింగ్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న పోటీలను మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు ప్రారంభించారు. ఈ పోటీలకు మధురవాడతోపాటు నగరంలోని పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధి, బాక్సింగ్ మాస్టర్ కాళ్ల అప్పారావు, కోచ్‌లు శ్యాంసన్, నూకరాజు, భీమారావు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వంకర అప్పారావు, బండారు శివలక్ష్మి, చేకూరి రజని పాల్గొన్నారు.

పెయింటర్ ఆత్మహత్య

భీమునిపట్నం: అప్పుల బాధ తాళలేక ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన భీమిలిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నేరెళ్లవలస కాలనీకి చెందిన అరసవిల్లి సతీష్ (28) పెయింటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి ఇంటికి వచ్చి భోజనం చేసి నిద్రించాడు. అప్పటికే ఆందోళనగా కనిపించిన సతీష్‌ను ఏమైందని భార్య కొండ ప్రశ్నించగా... అప్పులు పెరిగిపోతున్నాయని తెలిపాడు. ఆదివారం ఉదయం చూసేసరికి సతీష్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని విగత జీవిగా కనిపించడంతో అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







12 నుంచి బ్రిడ్జి కోర్సు తరగతులు

ఆనందపురం : గిడిజాలలోని సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాలలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ప్రయోజనార్థం వేసవి బ్రిడ్జి కోర్సు తరగతులు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ ఎం.మహేశ్వర రావు తెలిపారు. ఈ నెల 12 నుంచి 24 వరకూ నిర్వహించే తరగతుల్లో పాలిటెక్నిక్ సబ్జెక్టులను అనుసంధానిస్తూ బోధిస్తామని చెప్పారు. ఇందుకోసం ప్రవేశ రుసుం లేదని, విశాఖ, అనకాపల్లి, విజయనగరం, ఎస్.కోట, భీమిలి ప్రాంతాల నుంచి ఉచితంగా రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తరగతులకు హాజరయ్యే వారికి వసతి సౌకర్యం ఉందని, వినియోగించుకోవాలని కోరారు.







సాక్షి క్లాసిఫైడ్స్

Education

COMPUTER COURSES

■ సెల్‌ఫోన్ రిపేరింగ్, కంప్యూటర్ రిపేరింగ్, M.S. ఆఫీస్, C, C++, ట్యాలీ, మాంటిస్సోరి, బ్యూటీషియన్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు రాజీవ్ ఇన్‌స్టిట్యూట్‌లో అడ్మిషన్లు జరుగును. ఫోన్: 94403 01948 [V- 2934]

Real Estate

HOUSE FOR SALE

■ రాజమండ్రి నారాయణపురంలో 250 చ॥గ॥లో గల ★గ్రౌండ్ ఫ్లోర్ 2BHK-1 Flat, ★1st ఫ్లోర్‌లో 2BHK-2 Flats, ★ 2nd & 3rd ఫ్లోర్స్ డూప్లెక్స్ లగ్జరీ విల్లా -2 అమ్మకమునకు కలవు. Cont: 91002 33999 [R-5902]

LAND FOR SALE

■ శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం S.M.పురం, IIIT Back side హైవేకి 5 కి.మీ. దూరంలో 18 ఎకరాల 36 సెంట్లు (రెడ్ సాయిల్) అమ్మకమునకు కలదు. Cont: 9963398835, 8317604853.(రాజేష్). [C-785852]

PLOT FOR SALE

■ **240 Sq.Yards, VUDA Approved** 1 km From Atchutapuram Junction, 40" Road, Ready to Construction. SSR Raghu Ram Avune. Ph : 94945 22227 [V-794465]

Services

■ సిబిల్ ప్రాబ్లమ్స్ ఉన్న పర్సనల్ లోన్స్ బ్యాంకు ద్వారా చేయబడును. ఫోన్ : 6302057842 [WB-11569]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10536]

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 8886 177 699 [B-1165663]

Wanted

■ Wanted Teachers for VI-X (All Subjects) & LKG-V (Eng, EVS, Computer with English Fluency). Tutors (2pm - 7pm). LITTLE GARDEN SCHOOL, Townkotha Road. Ph : 98486 97336 [V- 6153]

■ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో వర్క్ చేస్తూ నెలకు 35,000/- వరకు సంపాదించవచ్చు. 100% ఎటువంటి ఫీజులు ఉండవు. Work from Home. సంప్ర : 97015 05819 [V- 794636]

■ గవర్నమెంట్, ప్రైవేట్ జాబ్ ఎంప్లాయిస్ & గృహిణిలకు నెలకు లక్ష రూపాయలు పార్ట్‌టైం వర్క్‌తో సంపాదించేందుకు మంచి వ్యాపార అవకాశం. సంప్ర : 94932 44471, 93969 72239 [V- 1825]

■ **Wanted School Staff : (1)** Primary (1st to 3rd) Mother Teachers (EM) B.Ed, D.Ed, Preferred. (2) Academic Supervisors (F) any Degree, Good English, Maths. (3) Works Supervisors (M/F) to Check staff. Wonworld School, Lawsonsbay Colony, Pedawaltair, VSP. Ph : 93920 01001 / 98078 23456 [V- 6539]

■ వైజాగ్‌లో గల ప్రముఖ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవంగల వెయిటర్లు, క్లీనర్లు, కుక్స్, లేడీ రిసెప్షనిస్టు కావలెను. ఆకర్షణీయమైన జీతం, వసతి కలదు. సంప్ర॥ 9948526780, 8074549512 [G-811]

■ పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు క్రీమ్ సిటీ నందు పనిచేయడానికి యువకులు కావలెను. జీతం+ఉచిత భోజనం+ టిఫిన్+ రూం వసతి కలదు. ఫోన్ : 9490165188, 7569852204 [H-780869]

■ **IRP Infra Tech.** కంపెనీ నందు అరకు మండలంలో పనిచేయుటకు 2-12 సం॥లు అనుభవం గల Civil Engineers కావలెను. మరియు Telecom రంగంలో అనుభవం గల Civil Engineers కావలెను. సంప్రదించండి. ✆ 82973 13300. [OA-903]

■ **Wanted Marketing Incharges,** Marketing Vice Principals, Marketing Executives. Qualification: Any Degree, Salary: 12000/- to 30000/-. Experienced Persons Preferrable, Age: 25 to 45, Job Location: Vizag. Master Minds College. Contact: 9248733302, 8008557071 [G-4345]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. విజయవాడ. Ph: 9640528899, 9640648899. [HA-257]


■ **MS** కంపెనీ నందు ఇంటి నుంచి పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు టెలికాలర్స్ కావలెను. మేల్/ఫీమేల్, Qly: 10th, జీతం: 16,000-18,000. ఫోన్ : 9010034405, 8008860389. [HA-233]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

ఆనందపురం : స్థానిక గ్రంథాలయ శాఖలో నెల రోజులపాటు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. రోజుకొక అంశంపై విద్యార్థులకు అవగాహ కలిగించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పోటీలు నిర్వహించారు. దాతల సహకారంతో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సహకార సంఘం మాజీ అధ్యక్షుడు చందక సూరిబాబు మాట్లాడుతూ వేసవి శిబిరంలో నేర్చుకున్న విజ్ఞానంతో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బీవీఎస్ అప్పారావు, పోస్టు మాస్టరు కృష్ణ, నాయకులు కొట్యాడ సత్యమూర్తి, కొట్యాడ రెడ్డిబాబు, చందక అప్పలనాయుడు, శ్రీనాథు నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.





ముగిసిన శిక్షణ తరగతులు

తగరపువలస: చిట్టివలస శ్రీకృష్ణ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో గత 41 రోజులుగా ఉచితంగా నిర్వహించిన కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా వారికి సర్టిఫికెట్లు అందించారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర ఎస్ఎఫ్‌డీ కో కన్వీనర్ లొడగల అచ్చిబాబు మాట్లాడుతూ వేసవి సెలవులను వృథా చేయకుండా శిక్షణ తరగతుల ద్వారా సద్వినియోగం చేసుకున్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఇన్‌చార్జి బి.ప్రసాదరావు పట్నాయక్, మహేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.


శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందిస్తున్న ఏబీవీపీ ప్రతినిధులు

నిత్యావసర సరకుల పంపిణీ

తగరపువలస: చిట్టివలస జెడ్పీ హైస్కూల్ 1992 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఇటీవల చనిపోయిన తమ స్నేహితుడు కొమ్మ సీతారాం కుటుంబానికి ఆదివారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. జగుపల్లి సూరిబాబు పుట్టిన రోజు సందర్భంగా చెరకుపల్లిలో సీతారాం కుటుంబ సభ్యులకు ఈ సాయం అందించినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శిరువూరి శ్రీనివాస వర్మ, హేమ, సుబ్బారావు, పిట్ట శ్రీనివాసరెడ్డి, కంబవు శ్రీనివాస రెడ్డి, గోవాడ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.


సీతారాం కుటుంబానికి సరకులు అందిస్తున్న పూర్వ విద్యార్థులు



నూకాలమ్మ ఆలయ ప్రారంభం నేడు

పద్మనాభం: మండలంలోని విలాస్కాన్ పాలెంలో నూతనంగా నిర్మించిన నూకాలమ్మ ఆలయాన్ని సోమవారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకుడు బోని సన్యాసినాయుడు తెలిపారు. సర్పంచ్ నల్లి సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.



ఇస్కాన్‌లో ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

కొమ్మాది: సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో ఆదివారం హరేకృష్ణ, హరేరామ నామస్మరణతో ప్రత్యేక పూజలు చేశారు. రాధాకృష్ణులు, సుభద్ర, బలభద్ర జగన్నాథుడు, సీతారాములు, ఆంజనేయ, నరసింహ స్వామి విగ్రహాలను వివిధ వర్ణాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

నిర్మాణ పనులకు శంకుస్థాపన

పద్మనాభం: పద్మనాభంలోని అనంత పద్మనాభ స్వామి ఘాట్ రోడ్డు ముఖద్వారం నిర్మాణానికి ఆదివారం పలువురు దంపతులు శంకుస్థాపన చేశారు. ముందుగా విశ్వక్షేన పూజ, పుణ్యాహవచనం, వాస్తు పూజ, గోపూజ నిర్వహించారు. అనంత పద్మనాభ స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు దంతులూరి గోపాలకృష్ణ మూర్తి రాజు, కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యురాలు కె.లక్ష్మి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కె.దామోదరరావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.





